# అక్టోబర్, 2017- ఆయిల్ పామ్ సాగుపై సూచనలు

- మొక్క నాటిన వెంటనే మొక్క చుట్టూ ఒక మీటరు వెడల్పు పాదులు చేసి చాలినంత నీరందించాలి. అన్ని చెట్ల పాదులు ఒకే కాలువ ద్వారా కలపకుండా, ఒక్కొక్క చెట్టు పాదుకు ఉపకాలువ పెట్టి వాటి ద్వారా పెద్ద కాలువ నుండి నీరందివ్వాలి.

- ఆయిల్ పామ్ లో నీటి సద్వినియోగం కొరకు ఆయిల్ పామ్ మొక్కల వరుసల వెంట నీరు పెట్టరాదుమొక్క చుట్టూ పాదులు చేసి ప్రతి మొక్కకు పాదుల ద్వారా . .నీరందించాలి

- వర్షపు నీరు ఎక్కువై, ముంపుకు గురైన ఆయిల్ పామ్ తోటల్లో అవసరాన్ని బట్టి 3 లేదా 4 వరుసల మధ్య వాలుకు అడ్డంగా ఒక అడుగు వెడల్పు , రెండు అడుగుల లోతు కాలువలు త్రవ్వి వర్షపు నీరు లేదా మురుగు నీరు బయటకి పోయే సదుపాయం కల్పించాలి.

- ఆయిల్ పాం మొక్కలకు ఎరువులను ప్రతి 3 నెలలకు ఒకసారి, సంవత్సరానికి 4 సార్లు వేయవలెను. ఈ సమయంలో మొక్కలకి తప్పనిసరిగా నీటిని అందించాలి.